RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 246 పేజీలు - 08 శనివారం 01 ఆగస్టు 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం మోదీజీ

● ప్రధాని ట్వీట్‌ను రీ ట్వీట్ చేసిన చంద్రబాబు



**తొలి అక్షరం/అమరావతి,జూలై 31:** ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలవనున్న భోగాపురం అంతర్జాతీయ విమానా శ్రయం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో నిర్మితమైన ఈ విమానాశ్రయాన్ని ఆగస్టు 1న శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. 'రేపు భోగా పురం ఎయిర్‌పోర్టును ప్రారంభిస్తున్నాం' అం టూ ఏపీ పర్యటనపై ఎక్స్‌లో ప్రధాని పోస్ట్ చేశారు. ఉత్తరాంధ్రకు మౌలిక సదుపాయాల కల్పనలో కీలక అడుగు పడుతోందని చెప్పారు. ప్రధాని పోస్ట్‌ను ట్రాక్ చేస్తూ సీఎం చంద్రబాబు రీ పోస్ట్ చేశారు. 'ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది... మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం మోదీ జీ' అంటూ పోస్టు చేశారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయని, ఉత్తరాంధ్రకు గేట్‌వేగా భోగాపురం ఎయిర్‌పోర్టు నిలుస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

## ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సిఎం దృష్టి



● టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత ● డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ
● స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు ● అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 31 :** టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం, మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. యువత ఉపాధి, నైపుణ్యాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో యువత ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు.సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్‌ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

మిగతా2లో...

## ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

● ఆగస్ట్ చివరలో నిర్మాణాలకు శ్రీకారం ● రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 31 :** ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ పక్రియ ప్రారంభం చేస్తామన్నారు.

మిగతా2లో...

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

● ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు
● పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు
● కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 31:** కేంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూ.లు కేటాయించామని చెప్పారు.

మిగతా2లో...





## నకిలీ ఎరువులు కొని మోసపోవద్దు

- లైసెన్స్ పొందిన డీలర్ల వద్దే కొనండి
- రైతులకు వ్యవసాయ శాఖ హెచ్చరిక

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 31 :** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లోని రైతులు.. నకిలీ ఎరువులు కొనుగోలు చే సి.. ఇబ్బంది పడుతున్నట్లు వ్యవసాయశాఖకు ఫిర్యాదులు అం దాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మిగతా2లో...

## హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగం

- అధికారులతో సమీక్షించిన సిఎస్ సంజయ్ జాజు



2లో

## తెలంగాణలో మరోమారు సర్ గడువు పొడిగింపు

● మరో వారం రోజులు పొడిస్తూ ఇసి ఆదేశాలు ● ఆగస్ట్ 10 వరకు పొడగించినట్లు వెల్లడి




**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 31 :** కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మరోమారు పొడిగించింది. ఆగస్టు 10 వ తేదీ వరకు ఓటర్లు తమ వివరాలను బీఎల్‌వో లకు అందజేయాలని స్పష్టం చేసింది. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 17న డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని సెప్టెంబర్ 16వ తేదీ వరకు ÷-లకెయిములు, అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించింది. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు క్లెయిములను అభ్యంతరాలను పరిష్కరిస్తామని , మిగతా2లో...



## తెలంగాణలో ఫ్యామిలీ సర్టిఫికెట్

జారీ ప్రక్రియని ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి


**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 31 :** తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ పక్రియ ప్రారంభమైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల సమాచారం.. వారి పూర్తి వివరాలతో కూడిన ఫ్యామిలీ ధ్రువపత్రాలను మిగతా2లో...

## జన నేతకు కన్నీటి వీడ్కోలు

పెద్ది సుదర్శన్‌రెడ్డి అంతిమ యాత్రకు వేలాది జనం

అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

మంత్రి సీతక్క, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు నివాళి



2లో

## నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

- కల్వకుంట్ల కవిత డిమాండ్




**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 31 :** కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకొచ్చిన నాలుగు కొత్త లేబర్ చట్టాలను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని టీఆర్‌ఎస్ చీఫ్ కల్వకుంట్ల డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యాలయంలో

మిగతా2లో...

# రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

**శ్రీరాంసాగర్‌కు పెరిగిన వరద ఉధృతి**

**జూరాలకు భారీగా చేరుకుంటున్న వరద**

**ఎల్లంపల్లి వద్ద శ్రీపాదకు భారీగా నీరు రాక**

**భద్రాచలం వద్ద గోదావరికి**

**ఒకటో నంబర్ హెచ్చరిక జారీ**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 31 :** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. ఆయా ప్రాజెక్టుల్లోకి వరదనీరు చేరడంతో కళకళలాడుతున్నాయి. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి జలాశయంలోకి 74,950 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగులకు గాను ప్రస్తుతం 1069.20 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 21.7 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద నీరు తరలివస్తుంది . ఎగువ నుంచి 1,46,000 క్యూసెక్కుల నీరు వస్తుండగా అప్రమత్తమైన ఇంజినీరింగ్ అధికారులు 28 గేట్లను ఎత్తి దిగువకు 1,33,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం నిరంతరాయంగా కొనసాగుతోంది. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు కడెం జలాశయం గేట్లు ఎత్తడంతో పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1,21,354 క్యూసెక్కులు కాగా అవుట్‌ఎ÷‌‌–లో 1,08,493 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలకు గాను ప్రస్తుతం 18.45 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఎగువ నుంచి వస్తున్న వరదతో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం ఉదయం 10.30 గంటల వరకు గోదావరి ప్రవాహం 43 అడుగులకు చేరింది. కల్యాణ కట్ట, స్నానఘట్టాలు వరద నీటిలో ఉన్నాయి. ఎగువ నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నీటి మట్టం 43 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ములుగు జిల్లాలో గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. మేడిగడ్డ నుంచి 8.35లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో తుపాకులగూడెంలోని సమ్మక్క బ్యారేజీ 59 గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. వాజేడు మండలం టేకులగూడెం వద్ద రహదారిపైకి వరద నీరు చేరింది. వరద నీటితో తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వెంకటాపురం మండలం బోదాపురం వంతెనపైకి వరదనీరు చేరడంతో వెంకటాపురం–భద్రాచలం మధ్య రాకపోకలకు అంతరాయమేర్పడింది.

# తెలంగాణలో మరోమారు సర్ గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

అక్టోబర్19న ఫైనల్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ గడువును మరోసారి పొడిగించారు. ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించే గడువును ఆగస్టు 10 వరకు పొడిగించారు. ఆగస్టు 3న ముగియాల్సిన గడువును 10వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. తొలుత ఈ గడువు జులై 24 వరకే ఉండగా ఆగస్టు 3కు పొడిగించారు. తాజాగా ఆ తేదీని ఆగస్టు 10కి మార్చు చేశారు.

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తయిందని ఈసీఐ తెలిపింది. హైదరాబాద్ జిల్లాలో 56.31 శాతం, రంగారెడ్డిలో 63.43, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 61.37 శాతం పూర్తయినట్లు పేర్కొంది. ఇదిలావుంటే కేంద్ర ఎన్నికల సంఘం సెక్రటరీ నవీన్ కుమార్ తెలంగాణలో పర్యటించారు. సర్ పక్రియను సమీక్షించేందుకు ఆయన రాష్ట్రానికి వచ్చారు. అంతకుముందు ఆయనకు తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర రెడ్డి స్వాగతం పలికారు. నవీన్ కుమార్ సుదర్శన్‌రెడ్డితో రాష్ట్రంలో జరుగుతున్న 'సర్' పక్రియ పురోగతిపై చర్చించారు. అనంతరం జీహెచ్‌ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎలక్షన్ ఆఫీసుకు వెళ్లి అధికారులతో మాట్లాడారు.

# తానొక ఆప్త మిత్రున్ని, ఉద్యమ సహచరున్ని కోల్పోయా...

**పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల కేసీఆర్ సంతాపం**

**పార్టీ అండగా ఉంటుందని చెప్పిన బీఆర్‌ఎస్ అధినేత**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 31 :** పెద్ది మృతితో తానొక ఆప్త మిత్రున్ని ఉద్యమ సహచరున్ని కోల్పోయానని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు పెద్ది అభిమానులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది... కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతితో తన సంతాపాన్ని ప్రకటించారు. ఉద్యమ సహచరున్ని, ఆప్త మిత్రున్ని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ పెద్ది మరణం పట్ల కేసీఆర్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ పోరాటంలో, వరంగల్లు జిల్లా ఉద్యమంలో, తనతోపాటు కలిసి నడిచిన జ్ఞాపకాలను కేసీఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పెద్దిని బతికించుకోవడానికి పార్టీ చేసిన విశ్వప్రయత్నాలూ, డాక్టర్లు చేసిన కృషి విఫలం కావడం పట్ల కేసీఆర్ మనోవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణనే శ్వాసగా, నీతి నిజాయితీతో ప్రజాజీవనం కొనసాగిస్తూ సాగించిన రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమన్నారు. పోరాటాల ఖిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట గడ్డపై బీఆర్‌ఎస్ గులాబీ జెండాను ఎగురవేసి, మొక్కవోని ధైర్యంతో ఉద్యమించిన ధీరుడు సుదర్శన్ రెడ్డి అని కేసీఆర్ గారు కొనియాడారు. ఉద్యమకాలం నుంచి చివరిశ్వాస వరకూ గులాబీ జెండా నీడలో, పార్టీ అడుగుజాడల్లో నడిచిన పెద్ది, అటు పోరాటంలోనూ, ఇటు నియోజకవర్గ అభివృద్ధి లోనూ తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. పార్టీ పట్ల అత్యంత విధేయతతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు ఒత్తిళ్లు, నాన్–బెయిలబుల్ కేసులు, జైలు నిర్బంధాలకు కూడా లొంగని పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ పటిమ, ధైర్య సాహసాలు, స్ఫూర్తి, ఆయన చేసిన సేవలు నియోజకవర్గ కార్యకర్తలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకుంటాయని అన్నారు. పెద్దిని కోల్పోయి శోక తప్త హృదయులై ఉన్న భార్యాపిల్లలకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని అధినేత సూచించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, పెద్ది కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ కార్యకర్తలు అభిమానులకు, కేసీఆర్ గారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నకిలీ ఎరువులు కొని మోసపోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే అప్రమత్తమైంది. దాంతో రైతులకు కీలక సూచనలు చేసింది. నకిలీ డీఏపీ ఎరువులు కొనుగోలు చేయవద్దని రైతులకు స్పష్టం చేసింది. లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే ఎరువులు కొనాలని సూచించింది. ఎరువులు కొనుగోలు చేసిన తర్వాత.. బిల్లు తప్పనిసరిగా తీసుకుని భద్రపరచుకోవాలని విజ్ఞప్తి చేసింది. తక్కువ ధర పేరుతో ఎరువులు కొని మోసపోవద్దని రైతులకు తెలంగాణ వ్యవసాయ శాఖ వివరించింది. రహదారి పక్కన, లారీల్లో విక్రయించే ఎరువులు కొనవద్దని రైతులకు విజ్ఞప్తి చేసింది. అలాగే ఎరువుల సంచిపై తయారీ, గడవు తేదీలతోపాటు ఎంఆర్‌పీ వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని రైతులను కోరింది. అనుమానాస్పద ఎరువుల బస్తాలను గుర్తిస్తే.. వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించింది. తక్కువ ధర పేరుతో మోసాలకు గురికావద్దని రైతులను హెచ్చరించింది. జిల్లాల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలను వ్యవసాయ శాఖ ముమ్మరం చేసింది. నకిలీ ఎరువుల తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించింది. అప్రమత్తతే రైతుల పెట్టుబడికి రక్షణ అని స్పష్టం చేసింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అయితే రాష్ట్రంలోని ఐదు జిల్లాలు ముఖ్యంగా రంగారెడ్డి, సూర్యాపేట, కరీంనగర్, నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లో నకిలీ ఎరువుల ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో నకిలీ ఎరువుల విక్రేతలపై కేసులు నమోదు చేశారు. అలాగే నిందితులను అరెస్ట్ చేశారు. వారు నిల్వ చేసిన ఎరువుల బస్తాలను స్వాధీనం చేసుకుని.. వాటిని సీజ్ చేశారు.

# తెలంగాణలో ఫ్యామిలీ సర్టిఫికెట్

(మొదటి పేజీ తరువాయి)

తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు. కుటుంబ వివరాలను అధికారికంగా ధ్రువీకరించుకునేందుకు ఈ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబ సమాచారానికి సంబంధించి అవసరమైన సందర్భాల్లో ఈ ధ్రువపత్రాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు. ఫ్యామిలీ సర్టిఫికెట్ అన్ని చోట్ల చెల్లుబాటు అవుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, వివిధ అధికారిక అవసరాలు, కుటుంబ వివరాలను సమర్పించాల్సిన సందర్భాల్లో ఈ ధ్రువపత్రం కీలకంగా మారనుందని తెలిపారు. ఇప్పటివరకు కుటుంబ వివరాల ధ్రువీకరణ కోసం ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు, ప్రజలకు సులభంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ పక్రియను ప్రారంభించినట్లు వెల్లడించారు. తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో ఎలోటింగ్ సోలార్ ప్యానెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించి నట్టు మంత్రి తెలిపారు. 2026–2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030–31 వరకూ ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి కేంద్రం రాబోయే ఐదేళ్ల కాలానికి రూ.29,054 కోట్లు కేటాయించిందని కూడా మంత్రి తెలిపారు. యూనీ డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9,779 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు.

## జన నేతకు కన్నీటి వీడ్కోలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 31 :** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భౌతికకాయానికి శుక్రవారం జనం కన్నీటి వీడ్కోలు పలికారు. అధికార లాంఛనాల మధ్య ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించింది. ఈ నెల 26న గుండెపోటుతో హనుమకొండలోని రోహిణి ఆస్పత్రిలో చేరిన పెద్ది సుదర్శన్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉండడంతో సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించి శుక్రవారం అర్ధరాత్రి12:30 గంటలకు మరణించినట్టు వైద్యులు తెలిపారు. అక్కడి నుంచి ఆయన భౌతికకాయాన్ని హనుమకొండ మీదుగా నర్సంపేటకు తీసుకొచ్చారు. వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారిపై అడుగడుగునా పెద్దికి జనం నివాళులర్పించారు. గిర్నిబావి సెంటర్ నుంచి నర్సంపేట వరకు 10 కిలో మీటర్ల వరకు రోడ్డుపై అంతిమ యాత్ర జనసందోహంతో కొనసాగింది. పట్టణంలోని అయ్యప్ప గుడి నుంచి ప్రధాన రహదారిపై వేలాది మంది అభిమానుల నడుమ అంతిమ యాత్ర సాగింది. అక్కడి నుంచి సాయంత్రం 6 గంటలకు నల్లబెల్లిలోని పెద్ది స్వగృహానికి ఆయన మృతదేహన్ని తీసుకొచ్చారు. **నివాళులర్పించిన కేటీఆర్, హరీశ్‌రావు, మంత్రి సీతక్క** పెద్ది సుదర్శన్‌రెడ్డి భౌతికకాయానికి మంత్రి సీతక్క, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, గంగుల కమలాకర్, సత్యవత్‌రాథోడ్, మాజీ ఎంపీ కవిత, ఎమ్మెల్సీలు పోచంపెల్లి శ్రీనివాసరెడ్డి, గోరెటి వెంకన్న, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరెడ్డితో పాటు ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు నివాళులర్పించారు. అంతిమ యాత్రలో హరీశ్‌రావు, కేటీఆర్ తదితర బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు. వర్షం కురిసినా అభిమానులు అంతిమ యాత్రలో పాల్గొని పెద్దికి తుది వీడ్కోలు పలికారు. ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించడంతో దానికి తగ్గ ఏర్పాట్లు చేశారు. రాత్రి 8 గంటలకు ఆయన కుమారుడు నిదర్శన్ రెడ్డి చితికి నిప్పంటించారు.

## నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రక్షణ సేన ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ కార్యక్ర మంలో ఆమె మాట్లాడారు. ఆ చట్టాలకు వ్యతిరేకంగా తమిళనాడు, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలు తీర్మానాలు చేశాయని ఆమె గుర్తుచేశారు. కార్మికులకు, ఉద్యోగులకు, టీచర్లకు అన్యాయం జరగనివ్వబోమని ఆమె స్పష్టం చేశారు. టీఆర్‌ఎస్ కార్మికుల ఫ్రెండ్లీగా అండగా ఉంటుందని తెలిపారు. పరిణితి చెందిన ప్రజాస్వామ్యం అంటే ఆ దేశంలో పనిచేసే ప్రజలకు సంతోషంగా పనిచేసే వాతావారణం కల్పించాలన్నారు. ట్రేడ్ యూనియన్ అంటే రాజ్యాంగ బద్ధంగా మనకు దక్కిన హక్కు అనీ, దాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. మల్కాజిగిరి ఎంపీగా ఉన్న సమయంలో కనీస వేతనం రూ.20 వేలు ఉండాలని, సీఎం అయ్యాకేమో రూ.16 వేలు ఇస్తామంటూ రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. షెడ్యూల్ ఆఫ్ ఇండస్ట్రీస్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లను చలాన్ల పేరుతో శ్రమదోపిడీ చేస్తున్నారనీ, ఐటీ, పార్మా రంగాల్లో యూనియన్లు లేకపోవడంతో అక్కడా అదే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అందరూ సంతోషంగా ఉన్నప్పుడే దేశం ముందుకెళ్తుందనీ, అలాంటి వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆమె గుర్తుచేశారు.

## హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగం

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 31 :** తెలంగాణ ఉద్యోగుల హెల్త్ కేర్ ట్రస్ట్‌పై రాష్ట్ర సీఎస్ సంజయ్ జాజు శుక్రవారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగంపై సంబంధిత అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పలు అశాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశర చేశారు. చికిత్స ప్యాకేజీ రేట్లపై సమగ్ర సమీక్షకు నిర్ణయించినట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ, సబ్ కమిటీల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా ఆస్పత్రుల సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవలకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎస్ సంజయ్ జాజు మార్గనిర్దేశర చేశారు. 24 గంటల హెల్ప్ సిస్టమ్, వేగవంతమైన అనుమతి పక్రియ చేపట్టాలని సూచించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఆలస్యం లేకుండా వైద్య సహాయం అందజేయాలని ఆదేశించారు. పారదర్శకంగా, సమర్థవంతంగా ట్రస్ట్ నిర్వహించాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు.

## ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సిఎం దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సంబంధిత శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. యూపిఎ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్దిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి చట్టబద్ధత కల్పించాలి

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ**



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 31:** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి ముందుగా చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు తెలంగాణ అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ఉద్యమకారులను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఆర్థిక సహాయం అందిస్తామని, 250 గజాల ఇంటి స్థలంతో పాటు గృహ నిర్మాణానికి కూడా సహకారం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా హామీల అమలులో జాప్యం జరుగుతోందని విమర్శించారు. ఇప్పుడు కమిటీ ఏర్పాటు చేసి అధికారిక, అనధికారికంగా అభిప్రాయాలు సేకరించడం కంటే ముందుగా ఆ కమిటీకి చట్టబద్ధత కల్పించాలని కోరారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను, ఉద్యమ సమయంలో కేసులు ఎదుర్కొని జైలు జీవితం గడిపిన ఉద్యమకారులను ప్రభుత్వం అధికారికంగా గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే ఉద్యమకారుల గుర్తింపు కమిటీలో మహిళలకు ప్రాతినిధ్యం లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అందువల్ల కమిటీలో మహిళలకు తప్పనిసరిగా భాగస్వామ్యం కల్పించాలని ఆయన కోరారు.ప్రస్తుతం ఉద్యమకారుల పేరుతో అనేక సంఘాలు పుట్టుకొస్తున్నాయని, అసలైన ఉద్యమకారులు అలాంటి సంఘాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు తక్షణమే ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, గృహ నిర్మాణ సహాయం కల్పించాలని కోరారు. ఉద్యమంలో పాల్గొని కేసులు ఎదుర్కొని జైళ్లకు వెళ్లిన పలువురు ప్రస్తుతం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, వారి కుటుంబాలకు ప్రత్యేక హెల్త్ కార్డులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యమ సమయంలో నమోదైన కేసుల కారణంగా అనేక మంది ఉద్యోగ అవకాశాలను కోల్పోయారని పేర్కొంటూ, వారికి స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కమిటీకి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా, అధికారంలోకి రాకముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హామీల అమలు, కమిటీలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భూ సమస్యల పరిష్కారానికి రి సర్వే

**● వెంకటాపురం గ్రామ సర్పంచ్ జాటోత్ కవిత- అఖిల్ నాయక్.**




**తొలి అక్షరం/నెక్కొండ జూలై 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో భూ సమస్యల పరిష్కారానికి భూముల రీ సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. వెంకటాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్, మరియు ఉప సర్పంచ్ ల సమక్షంలో రీసర్వే గురించి మాట్లాడుతూ ఇంకా రెండు మూడు రోజుల్లో బౌండరీ సర్వే పూర్తి అవుతుందని, అటు పిమ్మట గ్రామంలోని ప్రభుత్వ భూములు, చెరువుల శిఖం, గ్రామకంఠం, భూములను కొలవడం జరుగుతుంది. అని తర్వాత గ్రామంలోని రైతుల భూములు కొలుస్తామని తెలియపరిచారు ఇట్టి సర్వే వల్ల గ్రామంలోని భూ సమస్యలన్నీ పరిష్కారం అవ్వటానికి మంచి కార్యక్రమం అని వెంకటాపురం సర్పంచ్ జాటోత్ కవిత –అఖిల్ నాయక్ వివరించడం జరిగింది. వివిధ గ్రామాల ప్రజలు, గ్రామస్తులందరూ( రైతులు) సహకరించాలని,వార్డు మెంబర్లకు అవగాహన కల్పించడం జరిగింది.గ్రామ పాలన అధికారి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ మరియు కారోబార్, మండల సర్వేయర్ ప్రభాకర్ మరియు లైసెన్స్ సర్వే బృందం పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల పరిరక్షణకు ప్రభుత్వం కృషి

**అంకిరెడ్డిగూడెంలో జలసరి కార్యక్రమంలో కమ్యూనిటీ ఇంకుడు గుంతల శంకుస్థాపన**

**సూర్వి మల్లేష్ గౌడ్ అంకిరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్**






**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 31:** భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, నీటి మట్టం పెంపుదల లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసరి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ శ్రీ సుర్వి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ ఎంపీడీవో శ్రీమతి కే. శ్రీలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ నీరు, వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో కమ్యూనిటీ ఇంకుడు గుంతలకు శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలోని ఆర్వో ప్లాంట్ వద్ద బోరు నీటి మట్టం పెరిగేలా ప్రత్యేక ఇంకుడు గుంత నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీలత మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకించడం ద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన జలసరి కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వలందాస్ మహేష్ గౌడ్, వార్డు సభ్యులు బత్తుల అనుష మహేష్ గౌడ్, పాలెం వెంకటేశం గౌడ్, దొడ్ల అండాలు శెట్టయ్య గౌడ్, దండుగల వెంకటేశం, రాపోలు రేణుక మల్లేశం, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండు గౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు పెండెం లక్ష్మి, బొడిగె సత్తయ్య గౌడ్, కాకులారం నర్సిరెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్‌గా వెంకట్ నాయక్

**● అసిస్టెంట్ మేనేజర్‌గా చంటి బాధ్యతల స్వీకరణ**





**తొలి అక్షరం/నెక్కొండ జూలై 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్‌లో కొత్త అధికారుల రాకతో సేవలకు మరింత వేగం చేకూరనుంది. డిప్యూటీ మేనేజర్‌గా వెంకట్ నారాయక్, అసిస్టెంట్ మేనేజర్‌గా చంటి బాధ్యతలు చేపట్టారు. ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ఆధునిక బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.విలేకరులతో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామని చెప్పారు. రైతులు, స్వయం సహాయక సంఘాలు, యువ పారిశ్రామికవేత్తలు, చిన్న వ్యాపారులకు ప్రభుత్వ పథకాలతో అనుసంధానమైన రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను మరింత సమర్థవంతంగా అందిస్తామని వెల్లడించారు.బ్యాంకు అభివృద్ధి అధికారులు మాత్రమే కాదు, ఖాతాదారుల బాధ్యత కూడా అని పేర్కొంటూ, రుణాలు పొందిన వారు వాయిదాలను సకాలంలో చెల్లించడం ద్వారా బ్యాంకు ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడాలని కోరారు. ఖాతాదారులకు మర్యాదపూర్వక సేవలు, పారదర్శక వ్యవహారశైలి, వేగవంతమైన సేవలందించడంలో రాజీ ఉండదని స్పష్టం చేశారు.కొత్త అధికారుల నాయకత్వంలో నెక్కొండ యూనియన్ బ్యాంక్ ప్రజలకు మరింత చేరువై, అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే విశ్వాసాన్ని ఖాతాదారులు వ్యక్తం చేస్తున్నారు.

# పార్థివ దేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన చెరువు ముందు తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ -శ్రీను నాయక్.



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి చెరువు ముని తండా సర్పంచ్ అన్నారం పెద్ద తండాలో లునావత్ రాజి అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కునుసోతు మంగమ్మ – శ్రీను నాయక్, అన్నారం పెద్ద తండా గ్రామ సర్పంచ్ వీరన్న, వార్డ్ మెంబర్ వెంకన్న, మోహన్ తండవాసులు శ్రీను– సునీత తదితరులు నివాళులు అర్పించారు.

# ఆగస్టు 3 లోపు ప్రతి ఓటరు గణన ఫారాన్ని సమర్పించేలా రాజకీయ పార్టీలు సహకరించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




**గణన ఫారాలు సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం**

**బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులకు సహకరించాలి**


**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా,ప్రతినిధి, జూలై –31:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు గణన ఫారాన్ని ఆగస్టు 3 లోపు తప్పనిసరిగా సమర్పించేలా రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. 31,967 మంది మృతి చెందిన ఓటర్లు, 10,060 డబుల్ ఎంట్రీలు, 94 వేల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లుగా గుర్తించినట్లు చెప్పారు. ఇంకా సుమారు 31 వేల మంది ఓటర్లు గణన ప్రక్రియకు స్పందించడం లేదని, వీరిలో అధిక సంఖ్యలో ఖమ్మం నగరానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు.గణన ఫారాలు పూరించి ఇవ్వని పక్షంలో సంబంధిత ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ పేరు ముసాయిదా జాబితాలో లేకపోతే అనంతరం అవసరమైన ధృవపత్రాలతో ఫారం–6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నమోదు అధికారులు రాజకీయ పార్టీలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని, రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలు, మద్దతుదారులను చైతన్యపరచి గడువులోగా గణన ఫారాలు సమర్పించేలా చూడాలని కోరారు.శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు ఆయా ప్రాంతాల్లో ఓటరుగా నమోదు అయ్యారా లేదా అనే విషయాన్ని కూడా రాజకీయ పార్టీలు తమ స్థాయిలో నిర్ధారించాలని సూచించారు. జిల్లాలో అందిన సుమారు 10 లక్షల గణన ఫారాల్లో 42 వేల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కాలేదని, వారికి భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించేందుకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ధృవీకరణ పత్రం అవసరమైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 1,460 పోలింగ్ కేంద్రాల్లో 677 కేంద్రాల్లో 100 శాతం గణన ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, మరో 544 కేంద్రాల్లో 95 శాతం, 158 కేంద్రాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో కూడా 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు.బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులకు (బీఎల్వోలు) సహకరించి ప్రతి ఓటరు సరైన వివరాలతో గణన ఫారం సమర్పించేలా చూడాలని సూచించారు. ఆగస్టు 3 గణన ఫారాల సమర్పణకు చివరి తేదీ అని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, అక్టోబర్ 8 నాటికి వాటిని పరిష్కరించి, అక్టోబర్ 12, 2026న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డీఆర్వో సి.హెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి డి. సౌజన్య, బీఆర్ఎస్ ప్రతినిధులు రమేష్, వేణుగోపాల్, వెంకటరావు, బీజేపీ ప్రతినిధి రాజేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీఎస్పీ ప్రతినిధి రామయ్య, ఆప్ ప్రతినిధి సుబ్బారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరవళ్లు తొక్కుతోంది

**● మహారాష్ట్రలో భారీ వర్షాల ప్రభావం..**

**కాళేశ్వరం వద్ద క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం**





**తొలి అక్షరం/మహాదేవపూర్ జూలై 31:** మహారాష్ట్రతో పాటు గోదావరి ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో గోదావరి నది పరవళ్లు తొక్కుతోంది. వరద నీరు భారీగా చేరుతుండటంతో కాళేశ్వరం వద్ద గోదావరి ప్రవాహం రోజురోజుకూ పెరుగుతోంది.కేంద్ర జల సంఘం (జసౌజ) కాళేశ్వరం కేంద్రంలో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు గోదావరి నీటిమట్టం 11.920 మీటర్లు నమోదైంది. ప్రస్తుతం వాతావరణం మేఘావృతంగా ఉంది. కాళేశ్వరం వద్ద హెచ్చరిక స్థాయి 12.210 మీటర్లు, ప్రమాద స్థాయి 13.460 మీటర్లుగా ఉండగా, ప్రస్తుతం నీటిమట్టం హెచ్చరిక స్థాయికి చేరువలో కొనసాగుతోంది.ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో రానున్న గంటల్లో నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో కాళేశ్వరం త్రివేణి సంగమం జలకళను సంతరించుకుంది. నదీ తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రవాహం ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా అధికారుల సూచనలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు నా వినమ్ర విన్నపం

**- బొంగు శ్రీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌటుప్పల్ మున్సిపాలిటీ**



తొలి అక్షరం/చౌటుప్పల్ జులై 31: చౌటుప్పల్ శ్రీ రామాలయం ఆలయ కమిటీ నియామకాల విషయంలో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి, పార్టీ అభివృద్ధికి తమ సమయం, శక్తిని వెచ్చించిన నిజమైన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అయితే, కాంగ్రెస్ పార్టీకి గానీ, మన గౌరవ ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి గానీ ఎప్పుడూ మద్దతు ఇవ్వని వ్యక్తులకు కీలక బాధ్యతలు, పదవులు ఇవ్వడం పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల్లో తీవ్ర నిరాశ, అసంతృప్తికి దారితీస్తోంది. కాబట్టి పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన కార్యకర్తల సేవలను గుర్తించి, వారికి తగిన గౌరవం, అవకాశాలు కల్పించాలని పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నాను. నిజమైన కార్యకర్తలకు న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

## పే స్కేల్‌ను వెంటనే అమలు చేయాలి

**- నల్లబ్యాడ్జిలు ధరించి విబిజి రాంజీ ఉద్యోగుల నిరసన**





పెద్దవంగర జులై 31తొలి అక్షరం: మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం అమలులో అత్యంత క్రియాశీలకంగా, బాధ్యతయుతంగా పనిచేస్తున్న విబిజి రామ్ జి ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని విబిజి రామ్ జి మండల సిబ్బంది డిమాండ్ చేశారు. రాష్ట్ర మరియు జిల్లా జెఎసి ఆదేశాల మేరకు మండల ఎంపిడిఓ కి వినతి పత్రం అందించి నల్లబ్యాడ్జి లు ధరించి నిరసన తెలియజేసారు. విబిజి రాంజీలో పనిచేస్తున్న ఉద్యోగులకు తక్షణమే పే స్కేల్ అమలు చేసి, తక్షణమే 3 నెలల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలనీ, ప్రతి నెల 1వ తేదిన వేతనాలు చెల్లించాలని, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల సమ్మె కు కూడా వెనుకాడబోమని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సూదగాని యాకయ్య,సుమన్,సురేష్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డికి అధికార లాంఛనాలతో కడసారి వీడుకోలు

**- చిన్న కొర్పోల్ మత్స్య సహకార సంఘం సొసైటీ మాజీ అధ్యక్షులు చిరబోయిన యాకాంబరం ముదిరాజ్.**







తొలి అక్షరం/ నెక్కొండ జూలై 31: వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నుండి తెలంగాణ ఉద్యమ పోరాట యోధులు, నర్సంపేట నియోజకవర్గ ముద్దుబిడ్డ, మాజీ సివిల్ సప్లై చెర్మెన్, నర్సంపేట మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుతో పరమపదించిన వార్త అత్యంత విషాదకరం. వారి మరణం నర్సంపేట నియోజకవర్గానికే కాకుండా తెలంగాణ ప్రజలకు తీరని లోటువారి పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని, వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు ఈ తీవ్ర విషాదాన్ని భరించే మనోధైర్యాన్ని ఇవ్వాలని ఏడుకొండల వెంకటేశ్వరుని వేడుకుంటు పెద్ది ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కటసారి ఇది వీడ్కోలు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్





తొలి అక్షరం/రామన్నపేట జూలై 31:రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వేముల వీరేశం ప్రధాన అనుచరుడు నోముల విష్ణు సోదరుడు నోముల లింగస్వామి కుమారుడు నోముల అభిరామ్ జన్మదినం సందర్భంగా ఎంపీ యుపిఎస్ నీర్నంల పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగినది. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు కూడా ప్రధానంగా ఉండాలని నేటి బాలలే రేపటి పౌరులనీ తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నోముల విష్ణు నోముల లింగస్వామి నోముల కృష్ణ ప్రధానోపాధ్యాయులు రవి ఉపాధ్యాయులు కాకి శ్రీనివాస రెడ్డి లింగస్వామివిగ్నేశ్వర రాణి కృపారాణిమాధవి నవ్య నవనీత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలోనే ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయండి**

**కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి పిలుపు**



తొలి అక్షరం/హైదరాబాద్, ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూలై 31: రాష్ట్రంలోనే ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిచే మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు రాష్ట్ర సచివాలయంలో తన కార్యాలయంలో ఏదులాపురం మున్సిపల్ కౌన్సిలర్లతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యలు, చేపట్టాల్సిన పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆలోచన, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలని , ప్రజలు ముఖ్యం ప్రజా ప్రయోజనాలే ప్రధానంగా పేదోడి సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాల న్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ప్రతి కౌన్సిలర్ తన డివిజన్‌లో నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండి వారి విశ్వాసాన్ని చూరగొనాలని, ప్రజా ప్రయోజనాలే ప్రతి ప్రజాప్రతినిధి ప్రధాన ధ్యేయంగా ఉండాలని అన్నారు. స్థానికంగా పరిష్కరించలేని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం తరఫున తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. మొదటి విడతలో రూ. 100 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అనంతరం రెండో విడతలో మరో రూ. 100 కోట్లు కేటాయించి మిగిలిన మౌలిక వసతుల పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో స్మశాన వాటికల నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు తగిన స్థలాలను గుర్తించాలని సూచించారు. స్థలాలు అందుబాటులోకి వచ్చిన వెంటనే అత్యాధునిక వసతులతో స్మశాన వాటికలను నిర్మిస్తామని చెప్పారు. అలాగే ప్రజల సౌకర్యార్థం అవసరమైన ప్రాంతాల్లో ఆధునిక బస్సు షెల్టర్లను కూడా నిర్మించనున్నట్లు వెల్లడించారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వ భూములను గుర్తించి, అర్హులైన నిరుపేద కుటుంబాలకుఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పారదర్శక పాలనకు ప్రజాప్రతినిధులు సహకరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పట్టణాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# వెలుగుమట్లను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం: హౌజింగ్ పిడి శ్రీనివాస్

**301 మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా కొనసాగింపు**

**రూ.10 కోట్లతో అన్ని మౌళిక వసతుల కల్పన**

**డిసెంబర్ 9 నాటికి కాలనీ ప్రారంభమే లక్ష్యం**



తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి జూలై - 31: ఖమ్మం నగరంలోని వెలుగుమట్లను అన్ని వసతులతో కూడిన ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెలుగుమట్లలో అర్హులైన 301 మంది నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలను మంజూరు చేయడం తో పాటు, 301 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తోందన్నారు. వెలుగుమట్ల లో గుడిసెలు వేసుకొని ఉన్న వారిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో స్వంత స్థలాలు కలిగిన 101 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు, ఆయా ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. వెలుగుమట్లలో గుడిసెలు వేసుకొని ఉన్నామని 8 వేల మంది దరఖాస్తులు చేసుకోగా, అట్టి దరఖాస్తుల సమగ్ర విచారణ చేపట్టి, అర్హులకు ఇండ్లు మంజూరుకు చర్యలు తీసుకోనున్నట్లు హౌజింగ్ పిడి అన్నారు. ఇళ్ల నిర్మాణం మరింత వేగంగా పూర్తయ్యేలా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) ద్వారా 124 మంది లబ్ధిదారులకు రూ. 1 లక్ష చొప్పున రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసుకునే అవకాశం కలుగుతోంద న్నారు. వెలుగుమట్ల కాలనీని ఆదర్శ కాలనిగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రూ. 10 కోట్ల వ్యయంతో మౌళిక సదుపాయాల పనులు చేపట్టిందన్నారు. కాలనీలో అంతర్గత సీసీ రహదారులు, విద్యుత్ కనెక్షన్లు, త్రాగునీటి సౌకర్యం, ప్రహరీ గోడ, పార్కు, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, అంగన్‌వాడీ కేంద్రం, వీధి దీపాలు, ప్రాథమిక పాఠశాల, తదితర అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల నిర్మాణ పనులు, మౌళిక వసతుల అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగు తున్నాయని, అన్ని పనులను పూర్తి చేసి 2026 డిసెంబర్ 9న వెలుగుమట్ల ఆదర్శ కాలనీని ప్రారంభించడమే ప్రభుత్వ లక్ష్యమని హౌజింగ్ పిడి శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి అత్యంత విషాదకరం

**- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రగాఢ సంతాపం**



తొలి అక్షరం/సత్తుపల్లి, జూలై 31 :తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆత్మీయ మిత్రుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి, విషాదానికి గురిచేసిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఆయన ఆరోగ్యంగా కోలుకుని తిరిగి వస్తారనే ఆశతో అందరం ఎదురుచూశామని, కానీ ఆయన ఇక మన మధ్య లేరన్న వార్త ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని, ఉద్యమ స్ఫూర్తిని జీవితాంతం నిలబెట్టిన నిజమైన పోరాట యోధుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ సమాజానికి, ఉద్యమ సహచరులకు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. ఆయన చూపిన సేవా మార్గం, ఉద్యమ నిబద్ధత, నిరాడంబర వ్యక్తిత్వం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# యంత్రాంగం సన్నద్ధం!

- శిథిల గృహాల వాసులను పునరావాస కేంద్రాలకు తరలించాలి
- నర్సింహులపేట మండల స్థాయి సమీక్షలో డీపీఓ



**తొలిఅక్షరం /నర్సింహులపేట జులై 31:** భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండి, విపత్తు నివారణకు సన్నద్ధం కావాలని జిల్లా పంచాయతీ అధికారి పిలుపునిచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఆకస్మిక వర్షాల సన్నద్ధతపై మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ప్రమాదాలను ముందస్తుగా నివారించేందుకు ప్రతి శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని డీపీఓ స్పష్టం చేశారు. గ్రామాల్లో మట్టి గోడలు, పాత ఇండ్లలో ఉంటున్న ప్రజలను రక్షిత ప్రాంతాలకు, తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించే బాధ్యతను పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు తీసుకోవాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు ఆర్. పుల్లారావు, ఎంపీడీఓ జి. రాంప్రసాద్ రావు, తహసీల్దార్ రమేష్ బాబు, ఎస్సై బి. వెంకన్న, సుగుణాకర్, జె. వంశీకృష్ణ, జి. వినయ్ కుమార్, డి. గిరిధర్ సాయి, డి. మహేష్, బి. అశోక్, బి. శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చివరి స్మరణ.

**- వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య**






**తొలి అక్షరం/నెక్కొండ జూలై 31:** తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే గత ఐదు సంవత్సరాలు అధికారం గా ఉండి నర్సంపేటలో పెద్ద హాస్పిటల్ ను ఏర్పాటు చేసిన పెద్ది మనసున్న మహారాజు. నెక్కొండ మండల వాసి నీ కడు బీద లేబర్ కుటుంబంలో జన్మించిన నేను అని లెక్కచేయకుండా ప్రతి కార్యక్రమంలో మొక్కలు నాటడానికి అధికారంగా అవకాశం కల్పించి ఆదరించి సమ్మయ్య చెట్లు బ్రతకాలంటే ఏర్లు బయటికి రాకుండా మట్టినీ త్రొక్కి నీళ్లు పోసి చెట్లను పెంచాలనేది నాలో ఉత్సాహం వచ్చేది. ఎస్సైలు సీఐలు కలెక్టర్లతో మండల నాయకుల నుండి మినిస్టర్లతో మొక్కలను నాటించి నన్ను పరిచయం చేసినందుకుగాను కలెక్టర్ నుండి సోషల్ వర్కర్ ప్రశంస పత్రం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు జీవవైవిద్య అవార్డు జై భీమ్ అంబేద్కర్ పురస్కార్ అవార్డు మహానంది జాతీయ అవార్డు అంతర్జాతీయ హరిత మిత్ర అవార్డు ఇన్ని అవార్డులు రావడానికి మీరు నాకు పెట్టిన బిక్ష. నేను చేసే పని మీరు చూపించిన మార్గం నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మిమ్ముల నేను ఏనాడు మరువలేను.నీ అడుగుజాడల్లో నడుస్తూ ఇప్పుడు వరకు నేను నాటిన 59 వేల మొక్కలే కాకుండా ఇంకా 1 కోటి మొక్కలు నాటి నా లక్ష్యాన్ని నెరవేర్చి జాతికి అంకితం చేస్తాను సార్.నీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పట్ల ఉదాసీనత వద్దు

**- టియుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చిమల్ల వెంకన్న**



**తొలి అక్షరం/రామన్నపేట జులై 31:**ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పట్ల ఉదాసీనత వద్దు అని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చిమల్ల వెంకన్న అన్నారు.శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్న పేట మండలంలోని ఉత్తటూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగ విరమణ చేసిన టి యు టి ఎఫ్ యాదాద్రి జిల్లా గౌరవాధ్యక్షులు వల్లమల్ల భాస్కర్ సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ భాస్కర్ ఆదర్శ ఉపాధ్యాయుడని, గొప్ప పుస్తకం లాంటి గొప్ప ఉపాధ్యాయుడనీ అతనిలా సమాజాన్ని చదవడం అలవాటు అలవర్చుకుంటే సమాజానికీ ఉపయోగమని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యారంగ సమస్యల పట్ల కూడా ప్రభుత్వం చిత్తశుద్ధిని నిలుపుకోవాలని కోరారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేయాలని, ఓ పి ఎస్ అమలు చేయాలని, అదే విధంగా పి ఆర్ సి వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కడెం సోమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయ్యాల భిక్షమయ్య, మండల మండల నాయకులు పాల్వంచ హరికిషన్., కే. కృష్ణయ్య, ఎం. సూరి బాబు, పి. సత్తయ్య లు –టి యు టి ఎఫ్ రామన్నపేట మండల శాఖ

## అధికారులకు మద్యపాన నిషేధం గ్రామపంచాయతీ తీర్మానం కాపీ అందజేత



**తొలి అక్షరం/రామన్నపేట జులై 31:**రామన్నపేట మండలం తేది (31-07-2026) శుక్రవారం రోజున సిరిపురం గ్రామంలో ఆగస్టు 1వ తేది నుండి జరిగే బెల్ట్ షాపుల ద్వారా మద్యపానం విక్రయం నిషేధించాలని గ్రామ పాలకవర్గం గ్రామసభ ద్వారా ప్రజలందరూ ఏకగ్రీవం చేసిన తీర్మానాన్ని రామన్నపేట సిఐ కి ఎస్సై కి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది ఈ తీర్మానాన్ని ఎవరైనా ఉల్లంఘించినచో వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్ వార్డు సభ్యులు జెల్ల సూర్య కళా శ్రీనాథం గాదె శంకరయ్య కూనూర్ రమేష్ పున్న వెంకటేశం పగడాల లక్ష్మి మోటే స్వామి కంకల అర్చన మల్లేశం కట్ట భాను సతీష్ రెడ్డి గాదే యాదగిరి గుంటోజు కృష్ణమాచారి సంగిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి బాధాకరం

**- నర్సింహులపేటలో బీఆర్ఎస్ శ్రేణుల ఘన నివాళి.**




**తొలిఅక్షరం/నర్సింహులపేట, జూలై 31:**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి పట్ల నర్సింహులపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజలు, కార్యకర్తల కోసం నిరంతరం పనిచేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న, మిర్యాల వెంకన్న, రవీందర్‌రెడ్డి, మదర్, ఖాజామియా, యాదగిరి సతీష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణా ఉద్యమ వ్యూహకర్తకు విప్లవ జోహార్లు

**- బొడ్డుపెల్లి వెంకన్న సిపిఎం నెక్కొండ మండల కమిటీ**



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 31:**వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం పెద్ది సుదర్శన్ రెడ్డి మమ్మల్ని ముందుండి నడిపిన మీ నాయకత్వం సదా స్మరణీయం.నువ్వొక తెలంగాణా మహగర్జన.ఓరుగల్లు గడ్డని ఉద్యమాల అడ్డాగా మార్చిన నిర్మాతవు నీవు.తెలంగాణా ఉద్యమానికి "మిలిటెన్సీ"ని జత చేసి ఉద్యమ చరిత్రను విప్లవీకరించావు.మమ్మల్ని అక్కున చేర్చుకున్న తీరుని.. పాల మీగడ వంటి నీ నవ్వుని మేమెున్నటికి మరువలేము.ఈ ప్రాంత సమూల మార్పు కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు పెద్దన్నకి వినమ్ర విప్లవ జోహార్లు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి వెంకన్న, ఉంద్రాతి రాజు, ఉంద్రాతి లక్ష్మయ్య, పార్టీ సభ్యులు చిన్న కోర్పుల్ సిపిఎం శాఖ కార్యదర్శి లింగాల మల్లయ్య, పార్టీ సభ్యులు చిరబోయిన యాదగిరి, బొడ్డుపల్లి శ్రీనివాసు, ఆగయ్య బొడ్డు రవి,ఇతర సభ్యులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.

# అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**అడిషనల్ కలెక్టర్,భాస్కర్ రావు**



**తొలి అక్షరం/రామన్నపేట జులై 31:**రామన్నపేట మండలం లో, ఆకస్మికంగా పర్యటన చేసి, జనంపల్లి రెసిడెన్షియల్ హాస్టల్ ను, ఏరియా హాస్పిటల్, ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ చేసినారు, జనంపల్లి లో కోతుల సమస్య లేకుండా, సోలార్ ఫెన్సింగ్ మరమ్మత్తు, ఎస్టిమేషన్ వేయాలి అని ఏ ఈ పంచాయతీ రాజ్ ని, నీటి సమస్య లేకుండా చూడాలి అని, ఏ ఈ మిషన్ భగీరథ ని, ఆదేశించారు.పక్కన రైతు భూమి లో పెరిగిన చెట్టు ను, తొలగించాలి అని కార్యదర్శి ని ఆదేశించారు., ఏరియా హాస్పిటల్ లో సూపరింటెండెంట్ ఎక్కడి కెళ్లారు, అని పై అధికారులకు తెలియ చేసినారు. ఎంపీడీఓ ఆవుల రాములు, ఏ ఈ లు ఆశిష్ రాఘవ, సందీప్, పంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి, అయ్యప్ప రెడ్డి వెంట వున్నారు.




## నీటిని పొదుపు చేస్తాం ప్రభుత్వం చేపట్టిన జలసిరి ప్రోగ్రాంపై ప్రమాణం చేస్తున్న కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నీర్నంల



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 31:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి ప్రోగ్రాం పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంటికి తప్పకుండా ఇంకుడు గుంత ఉండాలని ప్రతి పొలానికి ఇంకుడు గుంత ఉండాలని నీటిని ప్రతి ఒక్కరు పొదుపు చేయాలని ప్రస్తుతం ఎలినో ఎఫెక్ట్ ప్రభావం ద్వారా రాబోయే రోజుల్లో తీవ్రస్థాయిలో నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉంటుంది అని ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రతి గ్రామంలో నీటిని పొదుపు చేస్తామన్న అంశంపై ప్రతిష్టాత్మకంగా జలసిరి ప్రోగ్రాం కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మిరియాల జ్యోతి ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ వార్డు పెరుమండ్ల. నవీన్ ఎస్. శ్రావ్య నాయకులు ఆవుల నరేందర్ తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్ అంగన్వాడి టీచర్ చిప్పలపల్లి సౌజన్య ఆశా వర్కర్లు ఏ బూసి. ఉప్పలమ్మ సుర్వి కృష్ణవేణి గ్రామపంచాయతీ సిబ్బందిముత్యాల సాయన్న నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డికి అశ్రు నివాళి

**- శ్రీ రామకృష్ణ సేవాసమితి హనుమకొండ అధ్యక్షుడు కటంగూరి సత్యనారాయణ రెడ్డి**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ మలి ఉద్యమంలో 2001 నుండి కేసీఆర్ నాయకత్వంలో పనిచేసిన నిఖార్సయిన ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక ప్రజల మనిషి. అతడు తెలంగాణ ఉద్యమ సందర్భంగా భారీ బహిరంగ సభలు నిర్వహించడంలో, మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా కళాజాత బృందాలతో కలిసి ప్రజలను చైతన్యం చేయుటలో తెలంగాణ రీజినల్ టీచర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా మేము కలిసి పనిచేశాం అని శ్రీ రామకృష్ణ సేవాసమితి,హనుమకొండ అధ్యక్షుడు కటంగూరి సత్యనారాయణ రెడ్డి చెప్పారు.నర్సంపేట ఎమ్మెల్యేగా ప్రజల సంక్షేమం కోసమే పనిచేసిన అమరుడు.అతడి ఆకస్మిక మరణం అతడి కుటుంబానికి,ఆత్మీయులకు తీరని లోటు అని కటంగూరి సత్యనారాయణ రెడ్డి హనుమకొండ శ్రీరామకృష్ణ సేవా సమితి పక్షాన అతడి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ అతడి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## వరంగల్ నూతన డిఎం & హెచ్‌ఓకు

# టీఎన్జీవోస్ అభినందనలు



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బొమ్మన రాజారెడ్డి ని వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు గాజె వేణుగోపాల్,పాలకుర్తి సదానందం ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గాజే ఎ ే ణ ు గ ో ప ా ల ్ మాట్లాడుతూ...జిల్లాలో సుదీర్ఘ కాలం పాటు పనిచేసిన డాక్టర్ రాజారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా రావడం అభినందనీయమని,టీఎన్జీవోస్ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని,అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు సహకరించాలని కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బొమ్మన రాజారెడ్డి మాట్లాడుతూ..గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసిన అనుభవంతో జిల్లాను అన్ని విభాగాలలో రాష్ట్రంలో మెరుగైన స్థానంలో నిలబెట్టడానికి అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాలకుర్తి సదానందం,కోశాధికారి కిరణ్ కుమార్,సిటీ అధ్యక్షులు శంకేసి రాజేష్,జిల్లా బాధ్యులు అర్జున్,ప్రకాష్ రెడ్డి,యాదగిరి,కుమార స్వామి,రంజిత్,రఘు,శ్రీనివాస్, కృపాదానం,శాలిని,చక్రపాణి,సత్యనారాయణ,నేహా,పృధ్వి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలలో 6, 7, 8 వ తరగతి మిగిలిన సీట్ల భర్తీకి అప్లై చేసుకోగలరు

**- కే నాగమ్మ ప్రిన్సిపాల్ జనంపల్లి గురుకుల పాఠశాల**

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 31:** రామన్నపేట మండలం జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి ఏడవ తరగతి ఎనిమిదవ తరగతి 2026 27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్ల కొరకు అర్హత కలిగిన అభ్యర్థులు అప్లై చేసుకోవాలని చివరి తేదీ ఆగస్టు మూడో తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు. అప్లై చేయదలచిన వారు రెండు పాస్ ఫోటోలు ఆధార్ కార్డు జిరాక్స్ బోనఫైడ్‌జిరాక్స్ దరఖాస్తు ఫారం తో జత చేసి జనంపల్లి గురుకుల పాఠశాల నందు అందజేయాల్సి ఉంటుందిఆగస్టు 5వ తేదీన అభ్యర్థులకు జనంపల్లి గురుకుల పాఠశాల నందురాత పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా మిగిలిన సీట్లను భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపల్ కే నాగమ్మ పత్రిక ప్రకటనలో తెలిపినారు.



# పేకాట స్థావరంపై మహదేవ్‌పూర్ పోలీసుల మెరుపు దాడి

● 7 మంది అరెస్ట్ రూ.14,050 నగదు స్వాధీనం

**తొలి అక్షరం/మహదేవ్‌పూర్ జులై 31:** మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు మెరుపు దాడి నిర్వహించి, ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.14,050 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై జూద నిరోధక చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వాటిలో పాల్గొనే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మహదేవ్‌పూర్ పోలీసులు హెచ్చరించారు. మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా పేకాట, గంజాయి, గుడుంబా, జూదం, కోడిపందేలు, బెట్టింగ్ లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే 8712658116 నంబర్‌కు లేదా డయల్ 112/100కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్



**తొలి అక్షరం/రామన్నపేట జులై 31:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వడ్లకొండ చందు ఎన్సిసి సి పరీక్షలో ఏ గ్రేడ్ సాధించిన సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం అభినందించారు. 31 తెలంగాణ బెటాలియన్ ఎన్సిసి ఆధ్వర్యంలో నిర్వహించిన సి పరీక్షలో వడ్లకొండ చందు ఏ గ్రేడ్ సాధించాడు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ ఎన్సిసి మంచి క్రమశిక్షణను పెంపొందింపజేయడమే కాకుండా మంచి ఉపాధిని కలిగిస్తుందని అందువల్ల విద్యార్థులు ఎన్సిసిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి డాక్టర్ పి.వెంకటేశ్వరరావుతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న నిర్వహించే “జైల్ భరో” కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

● సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్. వీరయ్య పిలుపు




**తొలి అక్షరం/రామన్నపేట జులై 31:** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై , బిజెపి అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ , అఖిల భారత కిసాన్ సభ , అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ల పిలుపు మేరకు 2026 ఆగస్టు 10న నిర్వహించనున్న దేశ వ్యాప్త “జైల్ భరో“ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్. వీరయ్య పిలుపునిచ్చారు. స్థానిక దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో జైల్ బరో కరపత్రాన్ని సిఐటియు రైతు, వ్యకాస సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యస్. వీరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలుకు నోటిఫై చేస్తూ, కార్మికులు సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాసిందని,రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం, ‘హైర్ & ఫైర్‘ విధానాలు తీసుకురావడం, కనీస వేతనాలు, సామాజిక భద్రతను పక్కనబెట్టడాన్ని తీవ్రంగా నిరసించారు. 4 లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోయి రైతులు దివాళా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా పంటల వ్యయంపై 50 శాతం కలిపి మద్దతు ధరలు ఇవ్వాలని, రుణవిమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని బడ్జెట్‌ను తగ్గించే కుట్రలను అడ్డుకోవాలని సూచించారు. వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు-2025ను ఉపసంహరించుకోవాలని, ఉచిత విద్యుత్ రద్దు కుట్రలను నిలిపివేయాలని, అలాగే ఆహార భద్రతా చట్టంలో పేదలకు నాణ్యమైన బియ్యం కోత విధింపు చర్యలను విరమించుకోవాలని స్పష్టం చేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన ‘క్విట్ ఇండియా‘ ఉద్యమ స్ఫూర్తితో, కార్పొరేట్ పెట్టుబడిదారులు మరియు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఏకమై పోరాడాలని ఆయన కోరారు. ఆగస్టు 10న జరిగే జైల్ భరో ఆందోళనల్లో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు యం డి జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జల్లెల పెంటయ్య,కొండమడుగు నరసింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్,ప్రజా సంఘాల జిల్లా ఆఫీస్ బేరర్స్ దాసరి పాండు,బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు,తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ

● తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి పిడమర్తి రవి విజ్ఞప్తి





**తొలి అక్షరం/షాద్‌నగర్, జూలై 31:** తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనే లక్ష్యంగా సెప్టెంబర్ 16న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల రెండు తరాల అపూర్వ సమ్మేళనం విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డా. పిడమర్తి రవి పిలుపునిచ్చారు.ఈ మేరకు సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం షాద్‌నగర్ బ్లాక్ ఆఫీస్ ఆవరణలోని అమరవీరుల స్థూపం వద్ద స్థానిక ఉద్యమకారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన వేలాది మంది ఉద్యమకారులకు ఇప్పటికీ తగిన గుర్తింపు, సంక్షేమ ఫలాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు చర్యలు చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే పోలీసు కేసులు నమోదు కాకపోయినా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వారిని కూడా గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఉద్యమకారులంతా సంఘటితమై తమ హక్కుల సాధన కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం, గుర్తింపు కార్డు, పింఛన్ వంటి నాలుగు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ఇప్పటికే పలువురు మంత్రులకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడు సెప్టెంబర్ 16న జరిగే సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్ రాంరెడ్డి, కౌన్సిలర్ దిలీప్ కుమార్, బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి సురేష్, ఓయూ జేఏసీ నేత రహీమ్, విద్యార్థి నేత జాంగారి రవి, ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డితో పాటు నడికూడ యాదగిరి యాదవ్, ఆర్ల యాదయ్య యాదవ్, మేకల వెంకటేష్, అదేట్ల రాజు, రవికుమార్ గౌడ్, బీరప్ప, కుడుముల మల్లేష్, మహేందర్, మైలారం విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ డిఫెన్స్ అకాడమీ ఉచిత శిక్షణ షాద్‌నగర్

**అగ్నివీర్, ఆర్మీ పోలీస్ ఉద్యోగాల కోసం ఫిజికల్ ట్రైనింగ్**

**దేశ సేవే లక్ష్యంగా ఉన్న అభ్యర్థులకు ఇదో మంచి అవకాశం**

**ఈరోజు చేసే కష్టమే రేపటి విజయానికి పునాది**





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 31:** షాద్‌నగర్‌లో ఫ్రీ డిఫెన్స్ అకాడమీ గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది అగ్నివీర్ ఆర్మీ, భారత సైన్యం, పోలీస్, ఇతర డిఫెన్స్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు నక్క నరేందర్ యాదవ్ డైరెక్టర్‌ఆధ్వర్యంలో పూర్తిగా ఉచిత ఫిజికల్ ట్రైనింగ్ అందిస్తున్నారు.ఇటీవల అగ్నివీర్ ఆర్మీ రాత పరీక్షలో పాస్ అయిన అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా 1600 మీటర్ల రన్నింగ్ గ్రౌండ్ ప్రాక్టీస్ ప్రారంభించారు. అభ్యర్థులు తమ శారీరక సామర్థ్యాన్ని పెంపొందించుకుని ఫిజికల్ పరీక్షల్లో విజయవంతం కావడానికి అవసరమైన అన్ని రకాల శిక్షణను అందిస్తున్నారు.ఫ్రీ డిఫెన్స్ అకాడమీలో ప్రతిరోజూ క్రమశిక్షణతో కూడిన ఫిజికల్ ట్రైనింగ్ రన్నింగ్ ఎండ్యూరెన్స్ ప్రాక్టీస్, ఫిట్‌నెస్ డ్రిల్స్, ఎంపిక పరీక్షలకు అనుగుణంగా ప్రత్యేక సాధన నిర్వహిస్తున్నారు డిఫెన్స్ రంగంలో ఉద్యోగం సాధించాలనే పట్టుదల ఉన్న ప్రతి అభ్యర్థికి ఇది ఎంతో ఉపయోగపడే అవకాశమని తెలిపారు.ఈ సందర్భంగా అకాడమీ నక్క నరేందర్ యాదవ్ డైరెక్టర్ మాట్లాడుతూదేశ సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్న ప్రతి యువకుడు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఉంటే డిఫెన్స్ ఉద్యోగం సాధించడం మంచి అసాధ్యం కాదని అన్నారు. ప్రతి అభ్యర్థికి వ్యక్తిగతంగా మార్గనిర్దేశనం చేస్తూ ఫిజికల్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా శిక్షణ అందిస్తున్నామని తెలిపారుఉచితంగా ఫిజికల్ కోచింగ్ అందిస్తున్నప్పటికీ, హాస్టల్ సౌకర్యం అవసరమైన వారికి మాత్రమే 5000 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. హాస్టల్ అవసరం లేని అభ్యర్థులు ఉచిత శిక్షణలో పాల్గొనవచ్చని అన్నారు .ఆర్మీ, అగ్నివీర్ పోలీస్ ఇతర డిఫెన్స్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రౌండ్ కు వచ్చి శిక్షణలో పాల్గొనాలని పిలుపునిచ్చారు క్రమ శిక్షణ తమ లక్ష్యాన్ని చేరుకునేలా మార్గనిర్దేశనం చేస్తున్నామని ఆయన తెలిపారు.7569339339,9912470464

# సర్పంచులుఅధికారుల సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 31:** జిల్లేడు చౌదరిగూడెం మండల స్థాయి సమావేశంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. తాగునీరు, వ్యవసాయం, విద్యుత్ వంటి శాఖలు సీజనల్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.మిషన్ భగీరథ ద్వారా పలు గ్రామాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, కలుషిత నీరు వస్తోందని సర్పంచులు ఫిర్యాదు చేయగా, అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఏఈ నరసింహులు గ్రామాల్లో సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నారని సర్పంచులు ప్రశంసించగా, ఎమ్మెల్యే ఆయనను అభినందించి అవసరమైన వనరులు అందిస్తానని హామీ ఇచ్చారు.మండలంలో హాస్పిటల్, తహసీల్దార్ కార్యాలయం, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. పోలీస్ స్టేషన్ నిర్మాణం ప్రజలు, అన్ని పార్టీల నాయకుల అభిప్రాయం మేరకే చేపడతామని స్పష్టం చేశారు. చివరగా గ్రామాభివృద్ధే లక్ష్యంగా కక్షసాధింపులకు తావివ్వకుండా అందరూ కలిసి పనిచేయాలని సర్పంచులకు పిలుపునిచ్చారు.



# వైద్య చికిత్సకు రూ.7 లక్షల ఎల్ఓసీ అందజేత


**- ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తోంది: ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జ్రూలై 31:** కురవి మండలం కొత్త తండ నారాయణపురం గ్రామానికి చెందిన శ్రీ ధారావత్ బానియా వైద్య చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 7,00,000 (ఏడు లక్షలు) విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) పత్రాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య చికిత్స భారంగా మారకుండా ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్, లెటర్ ఆఫ్ క్రెడిట్ వంటి పథకాల ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న వైద్య సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లబ్ధిదారుడు ధారావత్ బానియా మాట్లాడుతూ, అత్యవసర వైద్య చికిత్స కోసం రూ.7 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

**- వారి ఆత్మ శాంతి కావాలని సానుభూతి తెలిపిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు**



**పెద్దవంగర, జులై 31, తొలి అక్షరం:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ఉద్యమ నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అన్నారు. 2021 వ సంవత్సరంలో నల్లబెల్లి మండల జడ్పిటిసిగా ఎన్నికై వరంగల్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ గా, నేను కొడకండ్ల మండల జడ్పిటిసిగా ఎన్నికై వరంగల్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ గా ఇద్దరం ఎంతో సన్నిహితంగా ఐదేళ్లు పనిచేశామని, పెద్ది సుదర్శన్ రెడ్డి లాంటి మచ్చలేని నాయకుడు ఉద్యమమే ఊపిరిగా రాష్ట్ర సాధనే లక్ష్యంగా నడిచారని, పెద్ది సుదర్శన్ రెడ్డిలో ఎంతో ఓర్పు, సహనం స్నేహభావం ఉండేదని అటువంటి వ్యక్తి మరణించడం నర్సంపేట ప్రజలకు తీరని లోటు అని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కుమ్మరి సమాజానికి సముచిత గుర్తింపు కల్పించాలి

### కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి: దరిపల్లి ప్రవీణ్ కుమార్

### చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో శ్రీ అందోల్ మైసమ్మ అమ్మవారి కుమ్మరుల తొలి బోనాల ఉత్సవం వైభవంగా నిర్వహణ







**తొలి అక్షరం/చౌటుప్పల్ జులై 31:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ అందోల్ మైసమ్మ అమ్మవారి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (౦=ఖా) ఆధ్వర్యంలో నిర్వహించిన కుమ్మరుల తొలి బోనాల ఉత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి కుమ్మరి బంధువులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ, డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బోనాలు సమర్పించిన మహిళలకు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు కుమ్మరి సమాజం పునాది అని అన్నారు. అమ్మవారికి సమర్పించే పవిత్రమైన బోనం మట్టి కుండలోనే సమర్పించడం కుమ్మరి వృత్తి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కుమ్మర కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, కుమ్మరి కళాకారులకు ఆర్థిక సహాయం, ఆధునిక పరికరాలు, శిక్షణ, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కుమ్మరి సమాజానికి శాసనసభ, శాసనమండలి, కార్పొరేషన్లు, నామినేటెడ్ పదవులు మరియు ఇతర కీలక స్థానాల్లో సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మల్కాజిగిరి దయానంద్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీ నిమ్మరూరు శ్రీనివాస్, రాష్ట్ర వృత్తిదారుల విభాగం అధ్యక్షులు శ్రీ గుండాల గోవర్ధన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గంగదారి జంగయ్య పాల్గొన్నారు. అలాగే జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తాడూరి వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ దరిపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కోశాధికారి శ్రీ తాడూరి ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు శ్రీ వంగూరి రాజు, సలహాదారులు శ్రీ గంగాధర శ్రీనివాస్ రావు, శ్రీ దేవరపుర మల్లేష్, కార్యదర్శులు శ్రీ గుమ్మడెల్లి రమేష్, శ్రీ జీవులక్కపల్లి విఠల్ స్వామి, సహాయ కార్యదర్శులు శ్రీ శనగరపు పాండు, శ్రీ బొడ్డుపల్లి సైదులు, జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీ గుమ్మడెల్లి భాస్కర్, రాజకీయ విభాగం అధ్యక్షులు శ్రీ మారుపాక బిక్షపతి, కార్యవర్గ సభ్యులు శ్రీ చిన్నగారం నరసింహ పాల్గొన్నారు. అదేవిధంగా సర్పంచులు శ్రీమతి తాడూరి లలితలింగస్వామి, శ్రీ మాసంపల్లి తిరుమలేష్, శ్రీ సిలువేరు లక్ష్మయ్య, శ్రీ తిగుళ్ల చంద్రయ్య, శ్రీమతి దొమ్మాట రమాదేవిశంకర్, శ్రీ ఏనుగుతల ఉపేంద్ర నాగరాజు, ఉప సర్పంచ్ శ్రీ నాగయపల్లి శివరాములు, దండు మల్కాపురం గ్రామ దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీ మల్కాజిగిరి అంజయ్య, వైస్ చైర్మన్ శ్రీ సిరివేరి లక్ష్మయ్య, కమిటీ సభ్యులు శ్రీ సిలువేరు వెంకటేష్, శ్రీ సిరివేరి బాలయ్య, శ్రీ సిలువేరు లింగస్వామి, శ్రీ మల్కాజిగిరి శ్రీశైలం, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, 17 మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు, కుమ్మరి బంధువులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు, దాతలకు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, మహిళలకు, యువతకు మరియు పాల్గొన్న భక్తులందరికీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మరి సమాజ అభ్యున్నతి, సంప్రదాయ వృత్తుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పోక్సో కేసులో నిందితుని అరెస్టు

**పెద్దవంగర జులై 31తొలి అక్షరం:** మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన మైనర్ బాలిక తేదీ 28. 7. 2026 రోజున సాయంత్రం అందాత నాలుగు గంటల సమయంలో తీవ్రమైన కడుపు నొప్పితో తొర్రూర్ లోని ఒక ప్రైవేటు హాస్పిటల్ లో అడ్మిట్ కాగా అందులో డాక్టరు ఆమెను పరిశీలించి ప్రెగ్నెంట్ గా కన్ఫామ్ చేసి, కడుపులో ఉన్న 32 వారాల పిండం చనిపోయినా అని నిర్ధారించి, చికిత్స నిమిత్తం మహబూబాద్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్కు తరలించినారు . అక్కడ డాక్టర్లు చికిత్స అందించి కడుపులోని చనిపోయిన పిండాన్ని తొలగించినారు. బాధితురాలు తల్లి ఫిర్యాదు మేరకు పెద్దవంగర పోలీస్ స్టేషన్లో పోక్సో కేసు నమోదు చేసి, ఈరోజు తేదీ 31.07.2026 రోజున చిట్యాల గ్రామానికి చెందిన నిందితుడి ఈదుల యశ్వంత్ ౦/శీ యాకయ్య , 20 ను తొరూరు సిఐ టి గణేష్ ఆధ్వర్యంలో అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరచి రిమాండ్ కు తరలించినారు.

# వలిగొండలో ఘనంగా బిజెపి 'ప్రవాస్ యోజన' కార్యక్రమం



**తొలి అక్షరం :వలిగొండ, జులై 31:** భారతీయ జనతా పార్టీ చేపట్టిన 'ప్రవాస్ యోజన' కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండలంలో రెండో రోజు పర్యటన ఉత్సాహభరితంగా సాగింది. మండలంలోని వర్కట్ పల్లి, సంగెం శక్తి కేంద్రాల పరిధిలోని బూతులలో నాయకులు విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమానికి వలిగొండ మండలనికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీ పాశం భాస్కర్ హాజరయ్యారు. వివిధ క్షేత్రాల పరివార సమూహాలను కలిశారు. విశ్వహిందూ పరిషత్ ( విహెచ్పి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ పూర్వ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై పలు విషయాలపై చర్చించారు. శక్తి కేంద్రాల పరిధిలోని బూతులలో పర్యటించి, అక్కడ జరుగుతున్న 'సర్' ప్రక్రియ సరళిని నేరుగా పరిశీలించారు. వర్కట్ పల్లి, సంగెం శక్తి కేంద్రాల పరిధిలో బిజెపి మండలాధ్యక్షుడు శ్రీ బోల్ల సుదర్శన్ అధ్యక్షతన మండల పదాధికారులు, ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ పాశం భాస్కర్ మాట్లాడుతూ "మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి, ఎదుగుదలకు ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధులై శక్తివంచన లేకుండా పనిచేయాలి. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరివార్ క్షేత్ర ప్రతినిధులు: సుదర్శన్ రెడ్డి, శివానంద చార్యులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి, బిజెపి జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, తానేష, నరసింహ జిల్లా కార్యవర్గ సభ్యులు: మైసొల్ల రామనర్స్, రాస వెంకట్ బూత్ అధ్యక్షులు & బి ఎల్ ఎ లు: మండలోజు రాజేశ్వర ఆచారి, కుమారస్వామి, నాగరాజుమండల పదాధికారులు: నాగరాజు, రంజిత్ రెడ్డి, అమరేందర్, రమేష్ మాజీ వార్డ్ మెంబర్ లోడే సుజాత లింగస్వామి గౌడ్, దయాకర్, వెంకటేశం, మహేష్, స్వామి, శ్రీనివాస్, ఎర్రగోని శ్రీనివాస్, కంది బాల్ రెడ్డి, సందీప్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ నోట్ల నిందితులు 7గురు అరెస్ట్



**తొలి అక్షరం/వేంసూర్, జులై 31:** వేమ్సూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ రూ.500 నోట్లను అసలైనవిగా చలామణి చేస్తున్న ముఠాను పోలీసులు ఛేదించి, ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్య తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ ముత్తు లింగయ్య మాట్లాడుతూఈ నెల 21వ తేదీన కందుకూరు గ్రామానికి చెందిన ఓ కిరాణా వ్యాపారిని మోసం చేసి, రూ.18 వేల రూపాయలు నగదు ఇచ్చి అదే మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా తమ ఖాతాకు బదిలీ చేయించుకున్నారు. అనంతరం ఆ నగదులో 18 నకిలీ రూ.500 నోట్లు ఉన్నట్లు బ్యాంకు అధికారులు గుర్తించడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పలు సెక్షన్లతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో నిందితులను గుర్తించి, 30 జూలై 2026న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. నకిలీ నోట్ల సరఫరా అనేది దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన తీవ్రమైన నేరం కావున, ఇట్టి కేసును ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్, కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ సీరియస్ గా తీసుకొని, వారి పర్యవేక్షణలో విచారణ చేయగా, విచారణలో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న నిందితుడు అయిన కామవరపు కోటకు చెందిన మారం రమేష్ అతని తమ్ముడు మారం మహేష్ మరియు ద్వారకతిరుమల మండలం వెంకట కృష్ణాపురం గ్రామానికి చెందిన సార్నాలా రవీంద్రలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈజీ మని సంపాదించుట గురించి జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన దాసరి ప్రమోద్, మిరియాల చెందు ను సంప్రదించగా వారు తమకు పరిచయమైన దొంగ నోట్లు చలామణి చేసే చింతలపూడి మండలం ఊట సముద్రం గ్రామానికి చెందిన జుజ్జవరపు రవిని పరిచయం చేసినారు. రవి మారం రమేష్, రవీంద్ర వద్ద నుండి ఒక లక్ష రూపాయల ఒరిజినల్ నోట్లను తీసుకొని అందుకు బదులుగా రెండు లక్షల పదివేలు రూపాయలు 5 వందల రూపాయలు నకిలీ నోట్లను ఇవ్వగా ముగ్గురు నిందితులు సత్తుపల్లి, వేంసూరు, ఆంధ్ర ఏరియాలో వాటిని ఒరిజినల్ నోట్లతో కలిపి చలామణి చేసినారు. ఇట్టి క్రమంలో మారం రమేష్ 9 వేలు నకిలీ నోట్లు, 9 వేలు ఒరిజినల్ నోట్లను కందుకూరు గ్రామానికి చెందిన కొప్పుల నాగిరెడ్డి అనే కిరాణా వ్యాపారికి ఇవ్వగా అతను అట్టి నోట్లను బ్యాంకులో డిపాజిట్ చేసే క్రమంలో బ్యాంకు అధికారులు నకిలీవని గుర్తించడంతో అతను వేంసూర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ఎస్సై కవిత కేసు నమోదు చేయగా తదుపరి కేసు విచారణ సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తు లింగయ్య చేపట్టి, సాంకేతిక ఆధారాలతో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి నేరం చేయడానికి ఉపయోగించిన 7 మొబైల్ ఫోన్లు, 1 మోటార్ సైకిల్ 59 నకిలీ 500 రూపాయల నోట్లు ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన జుజ్జునూరి రవి గతంలో నకిలీ కరెన్సీ నోట్లను సరఫరా చేయుచుండగా మంచిర్యాల జిల్లా లక్షట్ పేట పోలీస్ స్టేషన్ నందు అరెస్ట్ అయి బెయిల్ పై బయటకి వచ్చినాడు. అయినా అతను ప్రవర్తన మార్చుకోకుండా, మరొక ప్రధాన నిందితుడైన కాకినాడ యందు చెందిన వైద్యుడుగా చలామణి అవుతూ రెండు వైద్యశాలలు నిర్వహిస్తున్న కొవ్వూరి వినోద్ సతీష్ కుమార్ రెడ్డికి 50 వేల రూపాయలు అసలైన నోట్ల ను ఇచ్చి అతని వద్ద నుండి రూ 2 లక్షల10 వేలు నకిలీ నోట్లను తీసుకొని మిగతా నిందితులకు ఇచ్చినాడు. కొవ్వూరి వినోద్ సతీష్ కుమార్ రెడ్డి గతంలో హైదరాబాద్ సిటీ యందు దొంగ నోట్లు చలామణి చేయుచుండగా, సైబరాబాద్ కమిషనరేట్ లోని రాయదుర్గం పోలీసు వారు అతని అరెస్టు చేసి జైలుకు పంపారు. అయినా అతను ప్రవర్తన మార్చుకోకుండా ఈ దొంగ నోట్లను సరఫరా చేయుచున్నాడు. నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కేసు దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

# సర్‌లో జిల్లేడు చౌదరిగూడెం 100 శాతం పూర్తి.. జిల్లాలో రెండో స్థానం



**తొలి అక్షరం/జిల్లేడు చౌదరిగూడెం, జూలై 31:** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో జిల్లేడు చౌదరిగూడెం మండలం 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసి జిల్లాలో రెండో స్థానంలో నిలిచినట్లు తహసీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. సమావేశానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జగదీశ్వర్ మాట్లాడుతూ, మండలంలోని 24 గ్రామపంచాయతీలు, 32 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 25,664 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, వారి వివరాలను సేకరించి పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. అధికారుల సమన్వయం, గ్రామ సర్పంచులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), వివిధ శాఖల సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో ఈ లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలిగామని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో రెండో స్థానంలో నిలవడం మండలానికి గర్వకారణమని, ఇదే సహకార స్ఫూర్తితో భవిష్యత్ ప్రభుత్వ కార్యక్రమాలను కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 31:** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన నవీన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమంలోనూ ప్రజాసేవలోనూ పెద్ది సుదర్శన్ రెడ్డి విశేష సేవలు అందించారని కొనియాడారు. ప్రజలతో మమేకమై పనిచేసిన నాయకుడిగా ఆయన చిరస్థాయిగా గుర్తుండిపోతారని అన్నారు. ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీతో పాటు నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు కూడా తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దివంగత నేత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని కోరారు.

# సైమా 2026: నామినేషన్లలో ‘మిరాయ్‘ హవా..

## ఏకంగా 11 విభాగాల్లో పోటీ!

ప్రతిష్ఠాత్మక సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా)-2026కు సంబంధించిన నామినేషన్ల జాబితా విడుదలైంది. దక్షిణాది చలనచిత్ర పరిశ్రమలో అత్యంత గౌరవప్రదంగా భావించే ఈ అవార్డుల కోసం సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నిన్న సైమా కమిటీ ఈ నామినేషన్ల జాబితాను అధికారికంగా ప్రకటించింది. ఈసారి తెలుగు విభాగంలో తేజ సజ్జ కథానాయకుడిగా నటించిన ‘మిరాయ్‘ చిత్రం ఏకంగా 11 విభాగాల్లో నామినేషన్లు దక్కించుకుని అగ్రస్థానంలో నిలిచింది. 2025 జనవరి నుంచి డిసెంబర్ మధ్య సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలను ఈ అవార్డుల కోసం పరిగణనలోకి తీసుకున్నారు.

గతేడాది విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ‘మిరాయ్‘ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.140 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సంచలనం సృష్టించింది. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా తెరకెక్కిన ఈ సినిమాలో మంచు మనోజ్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించి మెప్పించారు. ఇప్పుడు సైమాలో అత్యధిక నామినేషన్లు సాధించి మరోసారి తన సత్తా చాటుకుంది.

‘మిరాయ్‘ తర్వాతి స్థానంలో ‘సంక్రాంతికి వస్తున్నాం‘ చిత్రం 10 కేటగిరీల్లో నామినేషన్లు సాధించి గట్టి పోటీ ఇస్తోంది. 2025 సంక్రాంతికి విడుదలై కుటుంబ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఈ చిత్రం రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో నటించగా, అనిల్ రావిపూడి తనదైన శైలిలో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దీన్ని రూపొందించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్యా రాజేశ్ ఈ చిత్రంలో ముఖ్య పాత్రలు పోషించారు.




వీటితో పాటు అక్కినేని నాగచైతన్య కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన ‘తండేల్‘, మరో చిత్రం ‘కోర్ట్‘ చెరో 9 నామినేషన్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ‘తండేల్‘ చిత్రంలో నాగచైతన్య సరసన సాయి పల్లవి నటించారు. ఈ చిత్రం నాగచైతన్య కెరీర్‌లో తొలి వంద కోట్ల సినిమాగా రికార్డు సృష్టించింది.

ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సెప్టెంబర్ 11, 12 తేదీల్లో అట్టహాసంగా జరగనుంది. 2025 సంవత్సరంలో తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విశేష ప్రతిభ కనబరిచిన నటీనటులు, దర్శకులు, సంగీత దర్శకులు, ఇతర సాంకేతిక నిపుణులకు ఈ పురస్కారాలు అందజేయనున్నారు. దీంతో ఏయే చిత్రాలకు, ఏయే నటీనటులకు అవార్డులు వస్తాయనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఉత్కంఠ పెంచుతున్న ‘అగధ‘..

## ట్రైలర్ విడుదలకు ముహూర్తం ఖరారు




ప్రముఖ ఫిలింమేకర్ ఎం.ఎస్. రాజు దర్శకత్వంలో రూపొందుతున్న మిస్టిక్ డివైన్ థ్రిల్లర్ ‘అగధ’. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లతో ప్రేక్షకులలో భారీ అంచనాలను క్రియేట్ చేసిన ఈ సినిమా నుంచి మరో కీలక అప్‌డేట్ వచ్చింది. సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.

ఈ సందర్భంగా ఓ కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. దట్టమైన అడవిలో ఓ స్త్రీ సాధువు నిలబడి ఉన్న ఈ పోస్టర్, సినిమాలోని ఆధ్యాత్మిక, రహస్యభరితమైన అంశాలపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ పోస్టర్ సినిమాపై ఉన్న ఉత్కంఠను రెట్టింపు చేసింది. టీజర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ‘అగధ’ ఇప్పుడు ట్రైలర్‌తో అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్ పీ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అజయ్ కె.ఆర్. సమర్పిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు, రోషన్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి రాకేష్ వెంకటాపురం సంగీతం అందించగా, నాని చమిడిశెట్టి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించారు.

# ఆద్యంతం అలరించే యాక్షన్ థ్రిల్లర్ ట్రైలర్



దుల్కర్ సల్మాన్ ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఐ యామ్ గేమ్' ట్రైలర్ విడుదలైంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ట్రైలర్ ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో స్పెషల్ పోస్ట్ పెట్టారు. “ఐయామ్ గేమ్ ట్రైలర్‌లోని ఆ ఫైరీ వైబ్ నాకు బాగా నచ్చింది. మొదటి నుంచి చివరి వరకు ఎంతో గ్రిప్పింగ్‌గా, ఎంగేజింగ్‌గా సాగింది. నా సోదరుడు దుల్కర్ మరో స్పెషల్ మూవీతో వస్తున్నారని నమ్మకం కలిగింది. తనకి మంచి ఫలితాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. అతనితో పాటు మొత్తం చిత్ర బృందానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు”అని ట్వీట్ చేశారు. ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం 2026 ఆగస్టు 20న ఓణం కానుకగా మలయాళం, తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిలమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ భారీ బడ్జెట్ ఫాంటసీ థ్రిల్లర్, ఆయన కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రంగా రూపొందుతోంది. ఈ చిత్రానికి నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిస్తున్నారు. దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ వేఫేరర్ ఫిలమ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాజిర్ బాబా, ఇస్మాయిల్ అబూబక్కర్, బిలాల్ మొయిదు స్క్రీన్‌ప్లే అందించగా, సాజిర్ బాబా, ఆదర్శ్ సుకుమారన్, షబాస్ రషీద్ సంభాషణలు రాశారు.

# స్పోర్ట్స్ డ్రామాతో నందమూరి తేజస్విని ఎంట్రీ?:



ప్రముఖ సినీ నటుడు, టీడీపీ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని త్వరలోనే వెండితెరకు పరిచయం కాబోతున్నారనే వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో, ఫిల్మ్‌నగర్ వర్గాల్లో హల్‌చల్ చేస్తోంది. అయితే, సాధారణ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, ఒక ప్రయోగాత్మకమైన, యువతకు స్ఫూర్తినిచ్చే స్పోర్ట్స్ డ్రామా ద్వారా ఆమె ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన కథా చర్చలు శరవేగంగా జరుగుతున్నాయని, అన్ని అంశాలు కుదిరితే త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ‘అన్‌స్టాపబుల్‘ టాక్ షోకు క్రియేటివ్ హెడ్‌గా, పలు సినిమాలకు నిర్మాణ భాగస్వామిగా వ్యవహరించిన తేజస్విని... ఇప్పుడు నేరుగా నటిగా మారనున్నారనే వార్తలతో నందమూరి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మోక్షజ్ఞ కంటే ముందే ఆమె సందేశాత్మక చిత్రంతో వెండితెరపై మెరవబోతుండటం సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

# మొదటి సినిమా కష్టాలు..

## ఇప్పుడు స్టార్ హీరోయిన్ రేస్‌లో రితిక!

విశ్వక్సేన్ హీరోగా వచ్చిన ‘అశోక వనంలో అర్జున కళ్యాణం’ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది భామ రితిక నాయక్. తొలి సినిమాలోనే తన నటనతో ఆకట్టుకున్న ఈ బ్యూటీ, ప్రమోషన్ల సమయంలో పడిన బాధను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకుంది. కానీ అప్పుడు చూపించిన సహనమే ఇప్పుడు ఆమెకు బ్యాక్-టు-బ్యాక్ ఆఫర్లను తెచ్చిపెట్టింది. ప్రస్తుతం బాక్సాఫీస్ హిట్లు సాధిస్తూ టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ల జాబితాలో చేరిపోతోంది.



‘అశోక వనంలో అర్జున కళ్యాణం‘ రిలీజ్‌కు ముందు రుక్సర్ ధిల్లాన్‌నే ప్రధాన హీరోయిన్‌గా చూపించారు. సర్ ప్రైజ్ కోసం రితిక పాత్రను టీమ్ వ్యూహాత్మకంగా దాచి ఉంచింది. ప్రమోషన్లలో ఎక్కడా ఆమె కనిపించలేదు. లేక లేక వచ్చిన మొదటి సినిమా ప్రమోషన్లలో తను లేకపోవడంతో చాలా బాధపడ్డానని, ఫ్రెండ్‌కు ఫోన్ చేసి ఏడ్చానని రితిక తాజాగా గుర్తుచేసుకుంది. సీన్ రివర్స్.. అదిరిపోయిన ఎలివేషన్: సినిమా థియేటర్లలోకి వచ్చాక అసలైన మ్యాజిక్ జరిగింది. సినిమాలో క్రమంగా రితిక పాత్రే హైలైట్ అవుతూ వెళ్లింది. క్లైమాక్స్ వచ్చేసరికి ఆమె క్యారెక్టర్ ఇచ్చిన ఎలివేషన్ ప్రేక్షకులను మైమరిపించింది. దీంతో అందరూ రితిక గురించే మాట్లాడటం స్టార్ట్ చేశారు. ఆ క్షణంలోనే తనను దాచి ఉంచడం తన మంచికేనని, ఓర్పుగా ఉండటం వల్ల గొప్ప ఫలితం వస్తుందని ఆమెకు అర్థమైంది.

‘మిరాయ్‘ హిట్.. ఇప్పుడు ‘కొరియన్ కనకరాజు‘: తొలి సినిమా తెచ్చిపెట్టిన పేరుతో రితికకు వరుసగా క్రేజీ ఆఫర్లు తలుపు తట్టాయి. యంగ్ హీరో తేజ సజ్జతో కలిసి నటించిన ‘మిరాయ్‘ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. ఈ ప్రాజెక్ట్‌తో రితిక క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి మెగా హీరో వరుణ్ తేజ్ సరసన ‘కొరియన్ కనకరాజు‘ చిత్రంలో జోడీగా నటించింది. ఆగస్టు 7న గ్రాండ్ రిలీజ్: వరుణ్ తేజ్, రితిక నాయక్ కాంబినేషన్‌లో రాబోతున్న ‘కొరియన్ కనకరాజు‘ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ ఆగస్టు 7 న రిలీజ్ కానుంది.

# రజనీకాంత్ నుంచి రాశీ ఖన్నాకు ప్రత్యేక బహుమతి

తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ నుంచి అందుకున్న ప్రత్యేక బహుమతి గురించి నటి రాశీ ఖన్నా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ‘ధర్మన్’ సినిమా చిత్రీకరణలో రజనీకాంత్‌తో కలిసి నటిస్తున్న ఆమెకు ‘లివింగ్ విత్ ది హిమాలయన్ మాస్టర్స్’ అనే ఆధ్యాత్మిక పుస్తకాన్ని ఆయన బహుమతిగా ఇచ్చారు. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో ద్వారా వెల్లడించారు.‘ధర్మన్’ షూటింగ్ సమయంలో ఆధ్యాత్మికతపై తమ మధ్య చర్చ జరిగిందని రాశీ తెలిపారు. ఆ సందర్భంగా ఈ పుస్తకం చదివావా అని రజనీకాంత్ అడిగారని చెప్పారు. తాను లేదని చెప్పిన రెండు రోజులకే స్వయంగా ఆ పుస్తకం తీసుకొచ్చి బహుమతిగా ఇచ్చారని వెల్లడించారు. అంతేకాదు, పుస్తకం చదివిన తర్వాత ప్రశ్నలు కూడా అడుగుతానని సరదాగా చెప్పారని గుర్తుచేసుకున్నారు.గత కొన్ని వారాలుగా ఆ పుస్తకాన్ని ఎంతో ఆసక్తిగా చదువుతున్నానని రాశీ చెప్పారు. అందులోని కొన్ని పేజీలు చదివిన ప్రతిసారీ ఆలోచనలో మునిగిపోతున్నానన్నారు. మనలో చాలామంది తమ అసలు వ్యక్తిత్వాన్ని కోల్పోయి, వేరొకరిగా మారేందుకు ప్రయత్నించడం వల్లే అంతర్గతంగా దూరమవుతున్నామనే భావన తనను బాగా ప్రభావితం చేసిందని వెల్లడించారు.అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో రూపొందుతున్న ‘ధర్మన్’పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. రజనీకాంత్, రాశీ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం తమిళంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటిగా నిలిచింది.

